విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 10 అక్టోబరు 2025

8 పేజీలు

పీసీపల్లి తహసీల్దార్ కార్యాలయంలో

నకిలీ వీఆర్ఓ లీలలు

- తండ్రి స్థానంలో వీఆర్ఓగా విధులు నిర్వహిస్తోన్న తనయుడు
- ఆర్మీ జవాన్ నుంచి నగదు వసూలు
- బాధితుడి ఫిర్యాదుతో నకిలీ బాగోతం వెలుగులోకి
- నకిలీ వీఆర్వోకి డబ్బులు ఇచ్చిన బాధితులు ఒక్కొక్కరు వెలుగులోకి..
- అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం
- అధికారులు విచారణ జరపాలని బాధితుల వినతి
- నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు.. పోలీసుల అదుపులో నిందితుడు
- నకిలీ వీఆర్వో బాగోతాలపై ముందే హెచ్చరించిన 'విశాలాంధ్ర'

తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి జలగలు

అవినీతికి కేరాఫ్ 'పీసీపల్లి తహసీల్దార్ కార్యాలయం'

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా పెద చెర్లోపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందంజలో ఉంది. తండ్రి ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని షాడో వీఆర్వోగా చలామణి అవుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుంచి అందిన మేరకు డబ్బులు దండుకుంటున్న వీఆర్వో తనయుడిపై బుధవారం పీసిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే పెదర్లపాడు గ్రామానికి

మిగతా 2 లో ...

జాయింట్ కలెక్టర్‌గా భావన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా భావనను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా బాధ్యతల నిర్వహిస్తూ బాపట్ల జేసీగా నియమింపబడ్డారు. 2019 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన భావన కృష్ణ జిల్లాలో శిక్షణ పొందిన అనంతరం అల్లూరి జిల్లా జేసీకి పనిచేశారు. తాజాగా కాకినాడ కార్పోరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ బాపట్ల జేసీగా నియమితులైయ్యారు.

ఈసీకి ప్రతిపాదనలు..

- అదనపు పోలీంగ్ కేంద్రాల ఏర్పాటుకు రాజకీయ పార్టీల నుంచి ఇప్పటికే వినతులు
- కలెక్టర్ వినోద్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర - బాపట్ల : అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్‌కు పంపుతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రతి నెల రాజకీయ పార్టీల సమావేశం జరపాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతి పాదనలు, అభ్యర్థనలను

మిగతా 2 లో ...

ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకే

జీఎస్టీ 2.0 సంస్కరణలు

ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - చీరాల : సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలను అమలు చేస్తోందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం చీరాల ఏరియా హాస్పిటల్‌లో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి జీఎస్టీ 2.0 పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని. వైద్య పరీక్షలు, ప్రాణాధార మందులపై జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గించబడ్డాయి. ప్రజలకు ఈ మార్పుల గురించి స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. హాస్పిటల్ మందుల షాపుల్లో తగ్గించిన జీఎస్టీ వివరాలను బోర్డుల రూపంలో ప్రదర్శిం చాలని ఆయన సూచించారు. అలాగే ప్రజలు వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు, మందులపై తగ్గిన జీఎస్టీని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సాకారం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు

మిగతా 2 లో ...

ఘనంగా ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

4లో

ఒంగోలు విమానాశ్రయం, అభివృద్ధి పనులపై
చంద్రబాబును కలిసిన ఎంపీ మాగుంట

2 లో..

వైసీపీ హయాంలోనే కల్తీ లేని మద్యం

- సొంత ప్రయోజనాల కోసమే మద్యం షాపులను సొంత వాళ్లకు పంపిణీ
- విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు
- పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం ప్రభుత్వ మెడికల్ కళాశాలతోనే సాధ్యం
- మీడియాతో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర -ఒంగోలు : వైసిపి ప్రభుత్వ హయాంలోని ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించిన మద్యం షాపుల ద్వారా కల్తీ లేని నాణ్యమైన మద్యం ప్రజలకు అందించామని రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఒంగోలుకు విచ్చేసి తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం షాపులను రద్దుచేసి పచ్చ కార్యకర్తల ప్రయోజనాల కోసం మద్యం షాపులను అప్పగించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు. కల్తీ మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ వారి జేబులు నింపుకుంటున్నారన్నారు. లేని మద్యం స్కామును ఉందంటూ వైసిపి నాయకులను, కార్యకర్తలను కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి తెచ్చింది అన్నారు. వాటిని పూర్తి చేయటంలో కూటమి ప్రభుత్వం విఫలమాపటమే కాకుండా, విమర్శలు చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటు కు అప్పగించడం వల్ల ప్రభుత్వ వైద్యానికి పేదలు దూరమవుతారన్నారు. ఈ నేపథ్యంలోనే జగన్ నర్సీపట్నం మెడికల్ కళాశాల సందర్శన చేపట్టారు అన్నారు. జగన్ పర్యటనకు సంపూర్ణ రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. జగన్ పర్యటనను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదన్నారు.

ఎంపీ మాగుంటను కలిసిన ఒంగోలు ఎఎంసీ ఛైర్మన్ కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని వారి కార్యాలయంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు మరియు వారి కుటుంబ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్

విశాలాంధ్ర-చీమకుర్తి: గురువారం చీమకుర్తి మండలంలో పలువురు కార్యక్రమాల్లో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు మరి చెట్ల పాలెం గ్రామంలో రెబ్బ వాసు నూతన గోల్డెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చీమకుర్తి పట్టణంలో ఎంఈఓ ఆఫీస్ వద్ద గల కాట్రగడ్డ రమేష్ పెద్దకర్మ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. వీరి వెంట కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధర్, గొల్లపూడి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, పెద్దలు వీరి వెంట ఉన్నారు.

ఈసీకి ప్రతిపాదనలు..

(మొదటిపేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకుంటామన్నారు. జిల్లాలో 6,30,352 మంది పురుష ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే 6,62,557 మంది మహిళ ఓటర్లు ఉండగా, 79 మంది ఇతరులు ఉన్నారన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు, కొత్తగా ఓటు హక్కు కొరకు వచ్చిన దరఖాస్తుల్లో 252 పెండింగ్ లో ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1,200 ఓటర్లు దాటిన ప్రాంతంలో కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే అభ్యర్థనలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎన్నికలు, ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన ప్రక్రియ పారదర్శకతతో సజావుగా సాగడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, ఆప్ బాలాజీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డి.రవికుమార్, బీఎస్పీ రాజారావు, టిడిపి షేక్ ఫరీద్, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు విమానాశ్రయం, అభివృద్ధి పనులపై
చంద్రబాబును కలిసిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు విమానాశ్రమం, పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబును ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కలిసి చర్చించారు. వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై చర్చించినారు. ఒంగోలు పార్లమెంటు నియోజవర్గం అన్ని రంగాలలో బాగా వెనుకబడిఉన్నందున, దాని పరిధిలో భూ సేకరణ జరిగిన ఒంగోలు విమానాశ్రయం నిర్మాణ అనుమతులు త్వరితగతిన పొంది, పనులు మొదలు పెట్టడం గురించి, కొండపి, కనిగిరి, మార్కాపురం మరియు యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 39 రోడ్లు పునర్నిర్మాణానికి పి.యం.జి.ఎస్.వై. పథకం కింద రూ. 135 కోట్లు మంజూరు చేయించడం గురించి, కోస్టల్ కారిడార్ రోడ్డు నిర్మాణం గురించి మరియు పీఎం ఇ బియుఎస్ సేవా పథకం క్రింద ఒంగోలు లోని ఆర్టీసికి ఎలక్ట్రిక్ బస్సులను కేయించాలని కేంద్రంతో సంప్రదించి వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయవలసినదిగా ముఖ్యమంత్రిని కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కేంద్రంతో సంప్రదించి ఒంగోలు విమానాశ్రయం, పి.యం.జి.ఎస్.వై. పథకం క్రింద రోడ్లు, కోస్టల్ కారిడార్ రోడ్డు మరియు ఒంగోలు ఆర్టీసి కి ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే మంజూరు చేస్తానని తెలియజేసినారు.

తరలి వెళుతున్న గ్రానైట్ కార్మికులు

విశాలాంధ్ర -చీమకుర్తి : గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు మరియు గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీల యజమానులతో జరిగిన రెండు దఫాలు చర్చల్లో విఫలం కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన గ్రానైట్ ఫ్యాక్టరీ కార్మికులు తమ రాష్ట్రాలకు వలస బాట పట్టారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో పాలిషింగ్ ఫ్యాక్టరీల దగ్గర ఆ కలుషితమైన వాతావరణంలోనే జీవిస్తూ వారు జీవన భృతి కోసం వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసి పనిచేస్తున్న కార్మికులు యూనియన్లు సమ్మె కారణంగా వారు జీవన భృతి కోల్పోయి వారి గ్రామాలకు తరలి వెళ్తున్నారు. అంతేకాకుండా దీపావళి పండుగ దగ్గరికి రావడంతో ఇక జీవన భృతి ఎలాగూ లేదు కాబట్టి మన గ్రామాలకు తరలి వెళ్లాం అనే భావనతో వారు తిరిగి వారి గ్రామాలకు,వారి రాష్ట్రాలకు ప్రయాణమయ్యారు. దీంతో వివిధ ఫ్యాక్టరీలు మరలా మొదలు కావాలన్నా కానీ ఇంకా నెల రోజులు సమయం పట్టేటటువంటి అవకాశం ఉందని గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీ యజమానులు అనుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఫ్యాక్టరీ యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

సబ్ కలెక్టర్ త్రివినాగ్ బదిలీ

విశాలాంధ్ర-మార్కాపురం : సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ బదిలీ అయ్యారు. ఈయన ఇక్కడ నుండి హౌసింగ్ రాష్ట్ర కార్యాలయానికి బదిలీపై వెళ్ళనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గురువారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లనున్న సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సంవత్సరం పైగా బాధ్యతలు నిర్వర్తించాలని, తనకు ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

జీఎస్టీ 2.0 సంస్కరణలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.

– ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ఫోకస్

కలెక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 కింద ప్రజలకు లభించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి. భీమా సేవలపై జీఎస్టీని 18 శాతం నుండి సున్నా శాతానికి, దీర్ఘకాలిక వ్యాధుల మందులపై 12 శాతం నుండి 5 శాతానికి ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలో వారం రోజుల పాటు షాప్ ఫెస్టివల్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.తరువాత ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, కలెక్టర్ వినోద్‌కుమార్‌లు ఏరియా హాస్పిటల్‌లో జరుగుతున్న సదరమ్ క్యాంప్ ను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిస్ట్రిక్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ పద్మావతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, గుంటూరు జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ కృష్ణ, చీరాల మున్సిపల్ ఛైర్మన్ మించాల శ్రీనివాసరావు, ఆర్డీవో చంద్రశేఖర్, తహసీల్దార్ గోపీకృష్ణ, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వీఆర్వో లీలలు

(మొదటిపేజీ తరువాయి)

చెందిన అద్దంకి విజయ్ (ఆర్మీ జవాన్) అతని కుటుంబ సభ్యులు రామయ్య బాలయ్య సుందరం దావీదు వినోద్ బాబు పేరయ్య విశ్రాంతమ్మలకు సర్వే నంబర్ 1769/2 255 1619/2 1430/2 735/1లో భూములు ఉన్నాయి. ఆ భూములకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాల కోసం ప్రస్తుతం పెద అలవలపాడు వీఆర్వోగా పనిచేస్తున్న సుబ్బారావు 2023లో పెద ఇర్లపాడు విఆర్ఓగా విధులు నిర్వహించిన సమయంలో ఆయనను సంప్రదించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న వీఆర్వో తనయుడు సత్యనారాయణ అలియాస్ సత్యం తాను పాసు పుస్తకాలు చేయిస్తానని అందుకు రూ 3.10 లక్షల ఖర్చు అవుతుందని విజయ్ కుటుంబ సభ్యుల నుండి నగలు తీసుకున్నారు. అందులో రూ 1.40 లక్షలు ఆర్మీ జవాన్ విజయ్ విజయ్ నుంచి ఫోన్ పే ద్వారా తీసుకున్నాడు. నగదు తీసుకున్నప్పటికీ పాసు పుస్తకాలు ఇవ్వకపోవడంతో ఆలస్యం అయ్యే కొద్ది బాధితులు వీఆర్ఓ తనయుడు పై ఒత్తిడి పెంచారు. ఈ ఏడాది జూన్‌లో తాను తీసుకున్న నగదులో 80 వేల రూపాయలు తిరిగి ఇచ్చేశాడు అప్పటినుంచి మిగతా నగదు ఇవ్వాలని అడుగుతున్న చెల్లించకపోవడంతో ఆర్మీ జవాన్ విజయ్‌ను మీరేం చేసుకుంటారో చేసుకోమని సత్యం బెదిరింపులకు దిగాడు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి బుధవారం తీసుకువెళ్లగా అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ వీఆర్వో బాగోతం వెలుగులోకి వచ్చింది. బాధితుడు ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై జి.కోటయ్య బుధవారం రాత్రి అతనిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

పెద్ద మొత్తంలో వసూలు...

ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న వైనం :-

గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ వీఆర్వోగా చలామణి సుబ్బారావు తనయుడు సత్యం ముద్దపాడు పెద ఇర్లపాడు బట్టుపల్లి గుదేవారి పాలెం చౌట గోగులపల్లి పెద అలవలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో రైతులకు తక్కువ ధరకే పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తానని భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గత కొంతకాలం నుండి రైతులు సంబంధిత నకిలీ వీఆర్వోకు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తటం లేదని కార్యాలయానికి వెళ్లి అడిగినప్పుడు దొంకతిరుగుడు సమాధానాలు చెబుతూ తప్పించుకుంటున్నాడని రైతులు ఒక్కొక్కరుగా ఆరోపిస్తున్నారు.

నకిలీ వీఆర్వో బాగోతంపై ముందే హెచ్చరించిన విశాలాంధ్ర :

ఇది ఇలా ఉండగా నకిలీ వీఆర్వో బాగోతంపై 'విశాలాంధ్ర' దినపత్రికలో 2023 జూన్ 18,19 తేదీలలో తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి జలగలు అవినీతికి కేరాఫ్ పిసి పల్లి తహసీల్దార్ కార్యాలయం అనే కథనాలు ప్రచురించి అధికారులను హెచ్చరించింది. సంబంధిత అధికారులు అతనిపై చర్యలు తీసుకోకపోవడంతో నేడు భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డారని అనుమానాలు అర్థమవుతున్నాయి. అప్పుడే అధికారులు ఆ నకిలీ వీఆర్వోపై చర్యలు తీసుకొని ఉంటే బాధిత రైతులు మోసపోయేవారు కాదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

గతంలోనూ ఆరోపణలు :

ముద్దపాడు రెవెన్యూ పరిధిలోని బొట్టుపల్లి పెద ఇర్లపాడు చౌట గోగులపల్లి గుదేవారిపాలెం గ్రామ చుట్టుపక్కల సుమారు 300 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పిస్తానని దందాకు పాల్పడినట్లు సమాచారం. విజయవాడకు చెందిన ఒక వ్యక్తి నుండి భూమిని ఆన్లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు భారీ మొత్తంలో నగదు వసూళ్లు చేసినట్లు అతను ఎన్నిసార్లు సదరు నకిలీ వీఆర్ఓకు ఫోన్ చేసిన స్పందించడం లేదని బాధితుడు ఆ గ్రామానికి చెందిన వాళ్లను నకిలీ వీఆర్వో దగ్గరికి పంపించి అడిగించినట్లు సమాచారం. చౌట గోగులపల్లి ఓ రైతు వద్ద నుండి ఇలాగే డబ్బులు వసూలు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లు గతంలోనూ ఆరోపణలు ఎదుర్కొన్నారు.

అధికారుల ప్రమేయం లేదా ? :

ఇదిలా ఉండగా మండల అధికారుల ప్రమేయం లేకుండా ఈ వ్యవహారం అంతా జరుగుతుందా అని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తండ్రి స్థానంలో నకిలీ వీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ అధికారుల అండదండలతో నకిలీ సాదో వీఆర్వోగా చలామణి అవుతూ రైతులను మోసం చేసి అందిన కాడికి దండుకోవడంతో నమ్మి డబ్బులు ఇచ్చిన బాధితు రైతులు లబోదిబో అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకుని తమ నగదును ఇప్పించాలని వేడుకుంటున్నారు.

కలెక్టర్ గారు మీరైనా స్పందించండి :

తండ్రి స్థానంలో కొడుకు విఆర్ఓగా ఎలా విధులు నిర్వహిస్తారు పై అధికారుల నుండి ఆదేశాలు ఏమైనా వచ్చాయా నకిలీ వీఆర్వోగా చలామణి అవుతూ రైతుల దగ్గర డబ్బులు వసూలు చేయమని చెప్పింది ఎవరు ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు దొరకని పరిస్థితి. కలెక్టర్ స్పందించి తమకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్ట్

- రూ.8 లక్షల సొత్తు స్వాధీనం
- రెండు రాష్ట్రాల్లో ఎనిమిది చోరీ కేసుల్లో నిందితుడు
- మీడియాతో సీసీఎస్ డీఎస్పీ జగదీష్‌నాయక్

విశాలాంధ్ర - బాపట్ల : రెండు తెలుగు రాష్ట్రాలలో పగటిపూట ఇంటి దొంగతనాలకు పాల్పడే నిందితుడిని బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి సుమారు 8 లక్షల విలువ గల దొంగ సొత్తును పోలీస్‌లు సీజ్ చేశారు. జిల్లాలోని అద్దంకి, సంతమాగులూరు, మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలలో పగటిపూట వరుస దొంగతనాలకు జరిగాయి. ఈ నేపథ్యంలో బాపట్ల సీసీఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి.ప్రేమయ్య నేతృత్వంలో ప్రాపర్టీ కేసులను ఛేదించేందుకు పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నేరం జరిగిన ప్రదేశాల పరిధిలోని సిసి కెమెరాలను పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యంత చాక చక్యంగా వ్యవహరిస్తూ, సరైన నిఘా వ్యవస్థ సమాచారం ద్వారా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు చీరాల సబ్ డివిజన్ లోని అద్దంకి, మెదరమెట్ల బైపాస్ రోడ్ జంక్షన్ వద్ద బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీస్ అధికారులు ముద్దాయిని మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి దొంగిలించబడిన చోరీ సొత్తును రికవరి చేసినట్లు సీసీఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ తెలిపారు. వెదుళ్ళపల్లిలోని జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా యడ్లపాడు గ్రామానికి చెందిన కోడిరెక్క విజయ్ తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడని వచ్చిన డబ్బులు అతడి వ్యసనాలకు సరిపోకపోవడంతో సులభంగా అధికంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పగటిపూట తాళాలు వేసి ఉన్న ఇళ్లను ఎంచుకొని దొంగతనాలు చేస్తూ ఉంటాడన్నారు. సుమారు గత ఐదు సంవత్సరాల నుంచి ఈరకమైన దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. గతంలో ఇతడు తెలంగాణ రాష్ట్రంలో 6 చోట్ల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2 ప్రదేశాలలో మొత్తం 8 చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. 2022 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. బెయిల్ పై వచ్చిన అతడు యడ్లపాడు గ్రామంకి వచ్చి తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ 2023 వ సంవత్సరంలో చిలకలూరిపేట యడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఆ కేసులలో చిలకలూరిపేట పోలీస్ అధికారులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారన్నారు. అంతరం బెయిల్ పై వచ్చిన అతడు మరల 2025 సంవత్సరంలో అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో అద్దంకి టౌన్‌లో, సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలలో 2 ప్రదేశాలలో, మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలలో 3 ప్రదేశాలలో పగటి పూట ఇంటి దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. ఈ నేపథ్యంలో వరస దొంగతనాలకు పాల్పడుతున్న విజయ్‌కుమార్‌ను అరెస్ట్ చేసి సొత్తు రికవరి చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు ఛేదనలో ఉత్తమ ప్రతిభ కనపరచిన డిఎస్పి పి.జగదీష్ నాయక్, సిఐ పి.ప్రేమయ్య, ఎస్.ఐ బి.రాంబాబు, పిసి ఎన్.కోటేశ్వర రెడ్డి, పిసి కె.చిరంజీవి, పిసి డి.వై.దాసు, పిసి పి.కృష్ణ, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. అద్దంకి పట్టణ సిఐ ఏ.సుబ్బరాజు, సీసీఎస్ ఎస్.ఐ బి.రాంబాబు లు సీసీఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోధనేతర విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-కురిచేడు : ఫ్యాప్టో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నేడు బోధనేతర విద్యాశక్తి కార్యక్రమం బహిష్కరించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మితిమీరిన బోధ నేతల కార్యక్రమాల వలన బోధన సమయం హరించుకుపోతుందని ఫ్యాప్టో నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని పలుదపాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం పెడ చెవిన పెట్టినందున నేడు పోరు బాట కార్యక్రమంలో బోధనేతర పనులను పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నామని ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకమునకు సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడతారని మూల్యాంకణానికి సంబంధించి పరీక్షలు నిర్వహణ తప్ప ఏ ఇతర బోధనేతర పనులకు గాని అవసరమైన గూగుల్ షీట్స్ నింపడం గాని విద్యా శక్తి టు పాయింట్ జీరో లాంటి సీజనల్ ప్రసార కార్యక్రమాలను గాని చేపట్టబోమని స్థానిక విద్యా వనరుల కేంద్రం నందు ఎంఈఓ 1 వస్త్రం నాయక్ ఎంఈఓ 2 సిహెచ్ సుబ్బారావులకు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫ్యాప్టో నాయకులు రాసమల్లు శ్రీనివాసరెడ్డి షేక్ ఖాదరవల్లి సప్పిడి శివరామకృష్ణ అన్నం శ్రీనివాసరెడ్డి ఆకుల వెంకటస్వామి మైలవరపు శ్రీనివాసరావు షేక్ మహబూబ్ బాషా దాసరి లక్ష్మయ్య షేక్ మస్తాన్ వలే మణికుమార్ చక్రపాణి సింగరయ్య ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవయ్యను విధుల నుంచి తొలగించడం సరికాదు..

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రామీణ డాక్ సేవక్ హక్కుల కోసం పోరాడుతున్న ఆల్ ఇండియా డాక్ సేవక్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహాదేవయ్యను విధుల నుంచి తొలగించడం సరైనది కాదని జిడిఎస్ రాష్ట్ర నాయకులు కెబి మీరావలి అన్నారు. గురువారం ఆయన కార్యా లయంలో ఏర్పాటు చేసిన ఏఐజిడిఎస్‌యు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలిండియా జనరల్ సెక్రెటరీగా పనిచేస్తున్న మహాదేవయ్య 2023లో జిడిఎస్ హక్కుల కోసం సమ్మె చేయించాడని నెపంతో సర్వీస్ నుండి రిమూవ్ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయన్ని విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫయాజ్, కొండయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సాహితీ వేదిక సమావేశం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అనేక సాహితీ వేదిక 4వ సమావేశం గురువారం సాయంత్రం మార్కాపురంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్‌లో జరిగింది. గుంటూరు శేషేంద్రశర్మ కవితా సంపుటి " నా దేశం, నా ప్రజలు" గురించి సైన్స్ ఉపాధ్యాయులు, రచయిత ఒద్దుల రవిశేఖర్ చక్కని ప్రసంగం చేశారు. అబ్దుల్ కలాం రచన 'నా దేశ యువజనులారా!' పుస్తకాన్ని గణిత ఉపాధ్యాయులు, రచయిత కాళంరాజు వేణుగోపాల్ ఆసక్తికరంగా పరిచయం చేశారు. తాను నటించిన ' అగ్నిసోమ ' షార్ట్ ఫిల్మ్ కథ, స్క్రీన్ ప్లే ల గురించి మాట్లాడారు మంత్రి ఉమేశ్ చంద్ర కశ్యప్. ఇటీవల పరమపదించిన కవయిత్రి ఎన్. అరుణగారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఎన్. అరుణ కవితలు కొన్ని చదివి వినిపించారు మంత్రి కృష్ణమోహన్. ఈ సమావేశంలో మున్సిపల్ ఉన్నత పాఠశాల (10వ వార్డు, మార్కాపురం) ప్రధానోపాధ్యాయులు రమేష్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల(చిన్న దోర్నాల) ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు ఉపాధ్యాయులు చక్కిలం శ్రీధర్, ఒద్దుల రవిశేఖర్, మంత్రి రవికుమార్, నటుకుల శంకర్, చింతల సుధాకర్, ముద్దా వెంకటేశ్వర్లు, తరిగొప్పుల సుబ్బారావు మల్లీశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బేస్తవారిపేటలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి హాజరై తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కృష్ణ కిషోర్ కు పార్టీ నాయకులకు కేకును తినిపించారు. అనంతరం కేకును ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలదుగు బాలయ్య యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవల పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు - మందుల పంపిణీ, దేవాలయాల్లో మౌలిక సదుపాయాలు, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ రోజన ప్రగతి, ఎస్సి ఎస్టి అత్యాచార నిరోధ చట్టం కింద బాధితులకు పరిహారం చెల్లింపు, ఎస్సి కార్పొరేషన్ ద్వారా తీసుకున్న వాహనాలు, రెవిన్యూ సేవలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రీ అసెస్మెంట్, తదితర అంశాలపై జిల్లాలవారీగా సమీక్షించారు. కలెక్టర్.పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్. ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిసిహెచ్ ఎస్ శ్రీనివాస నాయక్, డిఆర్డిఏ పిడి నారాయణ, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి (ఇన్చార్జ్) రజనీకుమారి, డీఎస్ఓ పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

ధరల్లో మార్పును గమనించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త జీఎస్టీతో నిత్యవసర సరుకులు జిఎస్టి మార్పులు వచ్చాయని ఆయన అన్నారు. గురువారం మండలంలోని వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ పై వైద్యశాలకు వచ్చిన ప్రజలకు వైద్యశాఖ సిబ్బందికి గురువారం అవగాహన కల్పించడం జరిగింది. వెలిగండ్ల ప్రభుత్వ వైద్యశాలలో జీఎస్టీ పై వైద్యశాలకు వచ్చిన ప్రజలకు గ్రామస్తులు వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరూ జీఎస్టీ పై అవగాహన కలిగి ఉండాలనీ కొత్త జీఎస్టీ వలన నిత్యవసర వస్తువులపై చాలావరకు ధరలు తగ్గాయని ప్రతి ఒక్కరు వస్తువులు కొనేటప్పుడు ధరలు పరిశీలించి కొనుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంధ్యారాణి, గిరిధర్, ధనుంజయ్, రాజశేఖర్ వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లి వైద్య శాఖ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి బోరును ప్రారంభించిన ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని కటకానిపల్లి గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని కటకానిపల్లె గ్రామస్తులు ఇన్చార్జి గూడూరి ఎరీ క్షన్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆ గ్రామంలో త్రాగునీటి బోరును ఏర్పాటుచేసి, గురువారం కటకని పల్లి గ్రామంలో నీటి బోరును ప్రారంభించారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరీ క్షన్ బాబుకు గ్రామస్తులు ముందుగా స్వాగతం పలికారు. అనంతం కొబ్బరికాయ కొట్టి బోరుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలు ఉన్న అప్పటికప్పుడు పరిష్కరించడమే ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తాగునీటి సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజలు ఎరిక్షన్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. అనంతరం జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి,బిజెపి మాజీ మండలాధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి, జనసేన మండల కన్వీనర్ కే మురళి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, వెంగల్ రెడ్డి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

- రెండో రోజు స్పేస్ ఎగ్జిబిషన్‌కి విశేష స్పందన
- వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-ఒంగోలు : సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (ఎస్ డీఎస్ సీ-షార్), ఇస్రో, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అంతరిక్ష వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఒంగోలులోని క్విస్ కళాశాల ప్రాంగణంలో ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి తెలియజేశారు. ముగింపు కార్యక్రమానికి షార్ చీఫ్ జనరల్ మేనేజర్ పి.వెంకట రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్రోలో చేసిన వివిధ ప్రయోగాల గురించి వివరించారు. రాబోయే కాలంలో మరిన్ని ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. గగన్ యాన్ తదితర అంశాల గురించి చెప్పారు. వికసిత భారత్ లక్ష్యంగా ప్రభుత్వం సైన్స్ రంగంలో ఎన్నో చేపట్టబోతోందని, భారతీయ అంతరిక్ష స్టేషన్ ను నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది లివ్ ఇన్ స్పేస్ కాన్సెప్ట్ తో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో, విద్యార్థుల్లో సైన్స్ గురించి అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఒంగోలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంతోమంది విద్యార్థులు తరలివచ్చారని, క్విస్ విద్యాసంస్థల వారు అద్భుతమైన ఏర్పాట్లు చేసి ప్రతి ఒక్కరికి సైన్స్ పై అవగాహన కలిగే విధంగా చేశారని అన్నారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు క్విస్ ని ఎంచుకున్నందుకు ఇస్రో వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

3వేల మంది విద్యార్థులు సందర్శన

వివిధ స్కూళ్లు, కాలేజీలకు చెందిన విద్యార్థులు దాదాపు 3వేల మంది విద్యార్థులు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్పేస్ ఎగ్జిబిషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పోని తిలకించేందుకు వచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఎక్స్ పో, పెయింటింగ్ పోటీలు, క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్ తదితర పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కెవిజే భార్గవ్ ముగింపు ఉపన్యాసం అనంతరం జనగణమనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బివి. సుబ్బారావు, వరల్డ్ స్పేస్ వీక్ - 2025 ఒంగోల్ సబ్ కమిటీ ఛైర్మన్ లీలా నాగ శ్రీనివాసరావు, మెంబర్ సెక్రటరీ ఆదిత్య, ఇస్రో అధికారులు రామాంజనేయులు, అప్పారావు, శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని సోమరాజు పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న వేల్పుల మాధవరావు కుమారుడు హేమంత్ ఈ నెల 8 తేదీ నుండి కనిపించడం లేదని సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో గురువారం కేసు నమోదు చేసినట్లు యస్సై మహేంద్ర తెలిపారు. సోమరాజుపల్లి గ్రామంలో ఉంటున్న వేల్పుల హేమంత్ ఈ నెల 8 తేదీన రాత్రి 8 గంటలకు తన స్నేహితుడి ఇంటికి వెళ్లి వస్తానని తన ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు, అప్పటి నుంచి కనపడటలేదని వేల్పుల హేమంత్ తండ్రి మాధవరావు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసినారు. హేమంత్ ఆనియన్ కలర్ టీ షర్ట్, షాట్ ధరించి బొద్దుగా ఉంటాడని ఆచూకీ తెలిసినవారు. సీఐ హాజరత్తయ్య 9121102135, యస్సై మహేంద్ర 9121102136 ఫోన్ నంబర్లకు తెలియజేయగలరు.

మానసిక ఆరోగ్య వారోత్సవాలు

విశాలాంధ్ర - కురిచేడు : ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం సమగ్ర శిక్ష మానసిక నిపుణులు లావణ్య ఆధ్వర్యంలో పాఠశాలలో తనిఖీ చేసి విద్యార్థినిల తల్లిదండ్రుల ఆశలు పిల్లలపై ఏ విధంగా ఉంటాయి పాఠశాలలో ఒకరి మధ్య ఒకరు ఎలా సహకరించుకోవాలి విషయాలను తెలియజేశారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణం నందు జరుగుతున్న ఆర్ఓఎస్, లైన్ మరమ్మతుల దృశ్య చీమకుర్తి పట్టణంలో ఉన్న గృహ,గృహితర పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం జరుగుతుంది.కావున వినియోగ దారులు సహకరించగలరని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.ఆర్. మోహన్ రావు తెలియచేశారు.

అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14,17 బాయ్స్ మరియు గర్ల్స్అథ్లెటిక్స్ను బండ్లమూడి హైస్కూల్ నందు ప్రారంభించి, నిర్వహించిన ఎంఈఓ 1 నరసింహరావు, ఎంఈఓ 2 శివాజీలు మరియు హై స్కూల్ హెడ్ మాస్టర్ భాస్కర శాస్త్రి పాల్గొన్నారు. స్కూల్లో గేమ్స్ ఫెడరేషన్ క్రీడ మండలంలోని ప్రైవేటు,గవర్నమెంట్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు 14 నుండి 17 సంవత్సరాల లోపు గల బాల బాలికలకు పోటీలను బండ్లమూడిలో నిర్వహించడం జరిగింది. రేపు మిగిలిన ఆటల పోటీలను చీమకుర్తి హై స్కూల్ నందు నిర్వహిస్తారు.

ఆక్వా కల్చర్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మరియు ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తి చేసుకున్నటువంటి సెకండ్ ఇయర్ ఎమ్మెస్సీ ఆక్వా కల్చర్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి యూనివర్సిటీ రిజిస్టర్ హరిబాబు ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నిర్మలమణి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ బహూకరించటం జరిగింది. ఈ కార్యక్రమం కాకినాడలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మరియు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ నందు సెప్టెంబర్ 22 నుండి 26 26 వరకు జరిగిన ఫీడ్ ప్రిపరేషన్ అండ్ మేనేజ్మెంట్ హాచేరీ మేనేజ్మెంట్ పై శిక్షణకు హాజరై మెలుకువలు నేర్చుకున్నారు. 2023-25 సంవత్సరంలో మొదటి సంవత్సరం ఆక్వా కల్చర్ విద్యార్థులు 9 మందికి ఉద్యోగాలు ఇవ్వబడినవి. దీనికి సహాయ సహకారాలు అందించినటువంటి రిజిస్ట్రార్ హరిబాబు డాక్టర్ సురేష్ నారాయణను విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అభినందించినారు.

టపాసులు అనుమతులు లేకుండా విక్రయిస్తే చట్టరీత్యా నేరం

ఎస్ఐ ఎం.వెంకటేశ్వర నాయక్

విశాలాంధ్ర-సిఎస్ పురం : సిఎస్పురం మండలంలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా టపాసులు అమ్మడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ హెచ్చరించారు. మండల కేంద్రమైన సిఎస్పురంలో గురువారం ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ పలు షాపులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ త్వరలో వచ్చే దీపావళి పండుగ సందర్భంగా ఎవరు కూడా అనుమతులు పొందకుండా క్రాకర్స్ అమ్మరాదని, అనుమతులు పొంది తగు జాగ్రత్తలతో వ్యాపారం చేసుకోవాలన్నారు. పేలుడు పదార్థాలు కావున నిల్వ ఉంచి, అమ్మే ప్రాంతాలలో చుట్టుపక్కల వారికి కూడా అపాయం సంభవించే అవకాశం ఉంటుంది.మండలంలోఎవరైనా ప్రజలు క్రాకర్స్ అమ్ముతున్న,నిల్వ చేసి ఉన్న యెడల ఎస్సై కానీ, లేదా డైల్ 112 కి గాని కాల్ చేసి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి క్రాకర్స్ ను నిలువ ఉంచిన, అనుమతులు లేకుండా అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన ఆయన అన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మండలంలో టపాకాయలు అమ్ముతున్నట్లు మరియు నిల్వ ఉంచినట్లయితే తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరసింహారెడ్డి స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో సీఎస్ పురం మండలానికి అన్యాయం

విశాలాంధ్ర-సిఎస్‌పురం : వెనుకబడిన సిఎస్పురం మండలానికి ఈ డీఎస్సీలో తీరని అన్యాయం జరుగుతుందని కావున అధికారులు స్పందించి వెనుక బడిన సి యస్ పురం మండలం నకు ఉపాధ్యాయులను కేటాయించి న్యాయం చేయాలని ఏపీటీఎఫ్ సి ఎస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ విజ్ఞప్తి చేశారు. మండలంలో యస్ జి టీ పోస్టులు 37 ఖాళీగా ఉన్నాయని, కానీ 3 పోస్టులు మాత్రమే డిఎస్సిలో చూపించారని తెలిపారు. దీని వల్ల మండలం లో విద్యార్థులు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉందని తెలియ చేశారు. మండలంలో 4 హిందీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఒక్క పోస్టు కూడా చూపలేదని తెలిపారు. అదే విధంగా మండలంలో 7పిడి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కేవలం రెండు మాత్రమే చూపించారని తెలిపారు.

సిఎస్ పురం ఉన్నత పాఠశాల లో ప్రతి సబ్జెక్టు లో రెండు పోస్టులు ఉన్నప్పటికీ ఒక్కొక్క పోస్ట్ మాత్రమే చూపారని తెలిపారు. మండలం యొక్క పరిస్థితి అర్థం చేసుకుని అధికారులు స్పందించి వెనుక బడిన సి యస్ పురం మండలం నకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

సర్వసభ్య సమావేశం రసాభాస

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు పటా పంచలు కోటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా టంగుటూరు గ్రామంలో నీటి సమస్య, కుక్కలు, పందుల బెడద, ఫ్లెక్సీలు సమస్య ఈ సమావేశానికి తీసుకురావడం జరిగింది. గత సమావేశంలో చెప్పినప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాస్ అధికారులను ప్రశ్నించారు. రామతీర్థం నీళ్లు దళితవాడలోని డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నాయని నూతన పైపులు వేయాలని

చెప్పినప్పటికీ పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని అన్నారు. కలుషిత నీరు తాగి రోగాలబారిన పడుతున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు ఉండవలసిన ఆస్పత్రిలో రాత్రి 9 గంటలకి సర్దుకుంటున్నారు. అధికారులు స్పందించి పర్యవేక్షించి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా పై అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఏఎన్ఎంలు పై నిఘా ఉంచాలని సమావేశంలో సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న డాక్టర్లు పర్యవేక్షణ లేకపోవడంతో సరిగా ఉండటం లేదని కుక్క కాటుకు గురైన వ్యక్తులు తెలియజేస్తున్నారన్నారు. 18 పంచాయతీల సెక్రటరీలు ప్రజా ప్రతినిధులు ఎంపీడీఓ దేవసేన కుమారి ఆంజనేయులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపిటీసీలు గౌరవ వేతనం మరిచిన అధికారులు

ఎంపిటీసీల గౌరవ వేతనంపై సమావేశంలో చర్చకి వచ్చింది. ప్రజా ప్రతినిధుల గౌరవ వేతనం ఇప్పటి వరకు ఇవ్వలేదని ఎంపిటీసీ ప్రభుదాస్ అన్నారు. ఎంపీపీ పటాపంచలు కోటేశ్వరమ్మ చొరవ తీసుకొని తీసుకుని గౌరవ వేతనం ఇప్పిస్తానని సమావేశంలో హామీ ఇచ్చారు.

సహకార సంఘాల
బకాయిలు విడుదల చేయాలి

– ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : ప్రభుత్వం సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించేందుకు ఆమోదించి నిధులు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన 127.87 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరితో చేనేత సహకార సంఘాలు దీనస్థితిలో కొట్టు మిట్టాడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిని కోల్పోతున్న సహకార సంఘాలలోని కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో అర్ధ ఆకలి తో బతుకు సాగిస్తూ అనారోగ్యం పాలవుతున్నారని బాలాజీ ఆవేదన చెందారు. చేనేతల కష్టాలు చూసి చెలించి పోతున్నామంటూ మీ కష్టాలను తొలగించి మీ జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీ లిస్తున్న కూటమి నేతలు సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను ఎందుకు విడుదల చేయడం లేదని బాలాజీ ప్రశ్నించారు. చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని జివో జారీ చేసి నాలుగు మాసాలు గడుస్తున్న ఉచిత విద్యుత్ అమలు జరగడంలేదని ఆయన చెప్పారు. సహకార సంఘాల బకాయిలను విడుదల చేసేందుకు, పాలక వర్గ ఎన్నికలు నిర్వహించేందుకు క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. లేకుంటే విజయవాడ ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బాలాజీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు, కౌతరపు పార్థసారథి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బందారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారులకు రుణాలు

విశాలాంధ్ర - అద్దంకి :అద్దంకి పురపాలక సంఘం పరిధిలోని వీధి విక్రయదారులకు మెప్మా ఆధ్వర్యంలో పీఎం స్వానిధి రుణాలు ఇస్తున్నట్లు మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సత్యవతి చెప్పారు. గురువారం మెప్మా కార్యాలయంలో రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దంకి పురపాలక సంఘం పరిధిలో 700 మంది వీధి విక్రయదారులకు రుణాలు ఇచ్చేందుకు టార్గెట్ విధించగా ఇప్పటివరకు 300 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. అర్హులైన వీధి విక్రయదారులు రుణాల కోసం మెప్మా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మెప్మా సీవో శ్రీలత , ఆర్పీలు పాల్గొన్నారు.

పేద మహిళలకు తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహాయంతో రేపల్లె పట్టణ జనసేనపార్టీ ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు చెందిన పేద మహిళలకు కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు కొత్త తోపుడు బండ్లను పంపిణీ చేశారు. స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని మహిళలకు తోపుడు బండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు జీవీ నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు వి. శివ సుబ్రహ్మణ్యం, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు ఆర్ మహేష్, జనసేన పార్టీ నాయకులు దేవగిరి శంకర్, న్యాయవాదులు జీవి గిరిధర్, ఎం వి సుబ్బారావు, బిజెపి పట్టణ అధ్యక్షులు వాకా శివరాం ప్రసాద్, పార్టీ నాయకులు కిషోర్ బాబు, ఎం. సురేష్ కుమార్, అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

ఏల్చూరు జడ్పీ స్కూల్‌లో అట్లతద్ది వేడుకలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : తెలుగు వారికి ముఖ్యంగా మహిళలకు ఇష్టమైన పండుగల్లో అట్లతద్ది ఒకటని ప్రధానోపాధ్యాయిని కె.మాధవి పుష్పమి అన్నారు. గురువారం అట్లతద్ది పండుగ సందర్భంగా ఏల్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థినులతో ఊయల వద్ద సందడి చేశారు. వారు మాట్లాడుతూ.. ఆశ్వయుజ బహుళ తదియ నాడు అట్లతద్ది జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అట్లతద్దె ఆరట్లు.. ముద్దపప్పు మూ డట్లు అంటూ ఆడ పడుచులకు, బంధువులకు ఇరుగుపొరుగులకు వాయినాలు ఇచ్చుపుచ్చుకునేవారు. అలాగే భగవంతునికి నైవేద్యాలు సమర్పించి, గోవులను పూజించేవారు. సాయంత్రం వేళల్లో చెరువులు, కాలువలలో దీపాలను వదలేవారు. చెట్లకు ఊయలలు కట్టి ఊగడం చేస్తుంటారని, ఇవన్నీ కూడా అట్లతద్ది పండుగలో భాగమేనని చెప్పారు. నాటి ఆధునిక కాలంలో మన ఆచారాలు సంప్రదాయాలను నేటి తరం యువతకు, విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

సోషల్ ఆడిట్ పై గ్రామసభల ఏర్పాటు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా సంతమాగులూరు మండలంలో 2024-35 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి నిధులతో జరిగిన పనులపై ఎంపీడీవో జ్యోతిర్మయి అధ్యక్షతన సామాజిక బృందం (సోషల్ ఆడిట్) వారు తనిఖీ చేపడతారని ఏపీవో బాలకృష్ణ నాయక్ తెలిపారు. గురువారం మండల ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 7 నుంచి 17వ తేదీ వరకు మండలం పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ వారు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ నందు మొత్తం 760 పనులకుగాను వేతనం రూపంలో రూ. 101274370, సామగ్రి రూపంలో రూ. 3732567లతో కలిపి మొత్తం రూ. 105006937 లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే పీఆర్ ఇంజనీరింగ్ వారు కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో 70 పనులకు గాను వేతనం రూ. 243120, సామగ్రి కోసం రూ. 37920934లతో వెరసి మొత్తం రూ.38164063లను ఖర్చు చేసినట్లు తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు అందరూ కూడా సోషల్ ఆడిట్ నందు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్పీ నాగరాజు, ఈసీసురేష్, ఉపాధిహామీ, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

చీరాలలో కాన్షీరాం 19వ వర్ధంతి

విశాలాంధ్ర - చీరాల : బహుజన ఉద్యమకారుడు, నిజమైన అంబేద్కర్ వారసుడు కాన్షీరాం 19వ వర్ధంతి సందర్భంగా చీరాల గడియారస్తంభం వద్ద ఆయన విగ్రహానికి ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జి యస్.యన్. భగత్‌సింగ్ మాట్లాడుతూ కాన్షీరాం అంటరాని, బహుజన వర్గాల రాజకీయ చైతన్యానికి మూలస్తంభంఅని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కుంచాల పుల్లయ్య, యాతం విజయ్, బోయేజు, తెళ్ల లక్ష్మయ్య, చుండూరి వీరయ్య, దుడ్డు పుల్లయ్య, జోసెఫ్, శేఖర్, ఆదాము, ఎలియా, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఎల్.ఓ.సి పత్రం అందజేత

విశాలాంధ్ర - జె.పంగులూరు : పంగులూరు గ్రామానికి చెందిన షేక్ మాబు సుభాని గత కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్సల కోసం జెపంగులూరు మండల టీడీపీ అధ్యక్షుడు రావూరి రమేష్ బాబుని సంప్రదించగా రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో కూటమి ప్రభుత్వం ద్వారా క్యాన్సర్ బాధితునికి 3 లక్షల రూపాయల ముందస్తు యల్.ఓ.సి పత్రాన్ని రావూరి రమేష్ బాబు చేతులమీదుగా గురువారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూపర్ జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక హర్షిని విజయ్ తేజ డిగ్రీ కళాశాలలో గురువారం సూపర్ సేవింగ్స్ సూపర్ జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ దామా సతీష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నూతన సవరణల జీఎస్టీ ద్వారా విద్యార్థులు పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి రమేష్ బాబు, ఏవో తోకల రాజేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి వాలీబాల్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర - చీరాల : జిల్లా స్థాయి అండర్-19 బాల-బాలికల వాలీబాల్ జట్టు ఎంపిక శుక్రవారం చీరాలలో జరగనుంది. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు, ఎస్.జి.ఎఫ్. జిల్లా కార్యదర్శి ఎం. చింపారెడ్డి గురువారం సంయుక్తంగా ప్రకటించారు.ఈ క్రీడా ఎంపికలో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ ఎస్.ఎస్.సి. ఒరిజినల్ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డుతో హాజరుకావాలని వారు తెలిపారు. పాల్గొనే విద్యార్థులు 1-1-2007 తర్వాత జన్మించినవారై ఉండాలని, అలాగే ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం లోపు చదువుతున్నవారై ఉండాలని సూచించారు.ఇతర వివరాలకు పీజికల్ డైరెక్టర్ డి.సి. విద్యాసాగర్ (మొబైల్: 9849505567) ను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 10 | అక్టోబరు | 2025

బహుజనుల రాజ్యాధికార యుగ ప్రవక్త కాన్షీరామ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ 19వ వర్ధంతి సభ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో బహుజన సమాజ్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు నల్లమోతు శామ్యూల్ జాన్సన్ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మలూరి వెంకయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రాష్ట్ర కార్యదర్శి తమ్మలూరి వెంకయ్య మాట్లాడుతూ తథాగత బుద్ధుని కరుణామయ దృష్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క సమానత్వ తత్వం, మహాత్మా ఫూలే-సావిత్రిబాయి ఫూలే దంపతుల విద్యా విప్లవం, ఛత్రపతి సాహూ మహారాజ్ సామాజిక న్యాయపోరాటం మహనీయుల ప్రేరణతో బహుజన ఉద్యమాన్ని రాజకీయ శక్తిగా మార్చిన వ్యక్తి కాన్షీరామ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుదే రాజారావు మాట్లాడుతూ కాన్షీరామ్ చేతిలో ఒక హుండీ, కాళ్లకింద ఒక సైకిల్ అంతే ఆయన ధనసంపత్తి ఆయన దేశమంతా తిరిగారన్నారు. ప్రజల మధ్యే తిన్నారు ప్రజలే ఇచ్చిన ఆర్థిక సహాయంతో ప్రయాణించారన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, బహుజనుల మనసుల్లో స్వాభిమానం అనే దీపం వెలిగించారని ఈ యాత్రలో ఆయన లక్ష్యం ఒక్కటే బహుజనుల రాజకీయ రాజ్యాది కారాన్ని సాధించటం అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గడ్డం ఏలియా, పాలపర్తి సంతమ్మ, వేపూరి జోసఫ్, చీరాల నియోజకవర్గ ఇన్చార్జి చిట్టుమల సంగీతరావు, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షులు దారా బాబురావు, అద్దంకి గోపి, సాంబశివరావు, శివప్రసాద్, కోప్పూరి రాజారావు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు తగరపు రవి, మండల అధ్యక్షులు మల్లవరపు గాంధీ, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజెన్ బాబు, సి ఎస్ ఎఫ్ వ్యవస్థాపకులు తూమాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - వేమూరు : కుష్టు వ్యాధి రోగులకు వ్యాధిపట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా లెప్రసీ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సిబ్బందికి లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జరీనా ఫర్విన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ముందుగానే గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కొందరు రోగులకు వ్యాధిపై అవగాహన లేకుండా ఉండుట వల్ల వ్యాధిని ముందుగానే గుర్తించలేకపోతున్నారన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించినట్లయితే నివారణ సులువుగా జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. కుష్టు వ్యాధి గుర్తించే విధానంపై వైద్యులకు అవగాహన కల్పించారు. సమావేశంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది ఉన్నారు.

డివిజన్ స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - వేటపాలెం : చీరాల డివిజన్ స్థాయి వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమం డివిజనల్ కోఆర్డినేటర్ కర్ణ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్.ఎం. తలమల దీప్తి మాట్లాడుతూ గత నెలలో అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డ చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలు ఈ నెల 8, 9, 10 తేదీలలో కొలలపూడి, పందిళ్ళపల్లి, ఇంకొల్లు హైస్కూల్లలో నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా గురువారం అండర్-14, అండర్-17 వాలీబాల్ పోటీలు బాలురకు, అలాగే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు బాల, బాలికలకు నిర్వహించామన్నారు.డివిజనల్ కోఆర్డినేటర్ కర్ణ నాగేశ్వరరావు మాట్లాడుతూ చీరాల డివిజన్‌కు చెందిన 12 మండలాల నుండి వచ్చిన క్రీడాకారులలో ప్రతిభ కనబరిచిన వారిని బాపట్ల జిల్లా స్థాయి వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక చేశామని తెలిపారు.ఈ ఎంపీకల్లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన పందిళ్ళపల్లి క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కుర్రా రాంబాబుకు వైసీపీ నేతలు పరామర్శ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : అప్పికట్ల గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ లీడర్ కుర్రా రాంబాబు అనారోగ్యంగా ఉన్నారని తెలుసుకొని పార్టీ ముఖ్య నాయకులను ఆయన గృహానికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ బాపట్ల మండల అధ్యక్షులు మరప్రోలు కొండల రెడ్డి, బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రేపల్లె,వేమూరు నియోజకవర్గాల పరిశీలకులు చేజర్ల నారాయణరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నక్క. వీరా రెడ్డి, మాజీ రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మూలపాలెం సర్పంచ్ బొలిమేర అనిల్ కుమార్,కప్పల శ్రీనివాస రెడ్డి, తిరుపతి రెడ్డి ఉన్నారు.

వైసీపీ గ్రామ కమిటీలను పూర్తి చేయాలి

వైసీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికుటి అశోక్‌బాబు

విశాలాంధ్ర - వేమూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని గ్రామస్థాయిలో పునర్నిర్మాణం చేసుకునేందుకు గ్రామ పార్టీ కార్యవర్గాలను త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికుటి అశోక్ బాబు తెలిపారు. గురువారం పెరవలి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు దాది సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అశోక్ బాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ పునర్నిర్మాణం కోసం గ్రామ పార్టీ పరిశీలకులను నియమించడం జరిగింది అన్నారు. అదే విధంగా మండల స్థాయిలో కూడా పార్టీ పరిశీలకులను నియమించడం జరుగుతుందన్నారు. పార్టీ అధినేత పార్టీ కార్యకర్తల కోసం ఏర్పాటుచేసిన డిజిటల్ బుక్ లోగోను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోగంటి లవకుమార్, పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, గాజుల చిన్న భాను, లంక శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

డీఎస్పీ మోయిన్

విశాలాంధ్ర - వేటపాలెం : ఈగిల్ చీఫ్ ఐ. జి. పి. ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఎస్. పి. ఉమా మహేశ్వర్ సూచనలతో చీరాల ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం డ్రగ్స్ , గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం జరిగింది.చీరాల డీఎస్పీ మోయిన్, రూరల్ సీఐ శేషగిరిరావు, బాపట్ల ఈగిల్ సెల్, శక్తి టీమ్ ఆధ్వర్యంలో డిఎస్సీ శిక్షణ పొందుతున్న 189 మంది కొత్త ఉపాధ్యాయుల కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మోయిన్ మాట్లాడుతూ డ్రగ్స్ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయన్నారు. యువతలో ఆసక్తి, స్నేహితుల ఒత్తిడి వల్ల వ్యసన బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో చిన్న వయసులోనే అవగాహన కల్పించాలని ,ప్రవర్తనలో మార్పులను గమనించి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.సమాజం, తల్లిదండ్రులు, అధికారులు కలిసినప్పుడే డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టవచ్చు అన్నారు.ఈ సందర్భంగా అందరూ కలసి "డ్రగ్స్ వద్దు బ్రో" అని నినదించి, టోల్ ఫ్రీ నంబర్ 1972ను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఎం. ఈ. ఓ. పురుషోత్తం, ఈగిల్ టీం, శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి మేలు

విశాలాంధ్ర-పామూరు : వ్యవసాయ రంగానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి సూపర్ గిఫ్ట్ అందజేసిందని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. గురువారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పడమర కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు జీఎస్టీ వలన వచ్చే లాభాలు, ప్రయోజనాల గురించి రైతులకు, ప్రజలకు రమాశ్రీనివాస్ వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు.

విద్యార్థులకు ఐటీ ధృవీకరణపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఐటీ, ఐటీఈఎస్ వృత్తిపర శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గురువారం మార్కుల ధృవీకరణపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా స్కూలు ప్రధానోపాధ్యాయిని కె.మాధవి పుష్పమి చేతులు మీదుగా విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఒకేషనల్ సబ్జెక్టుల ప్రాముఖ్యతను గురించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. వృత్తిపర విద్యలో భాగంగా విద్యార్థులు ఐటీ-ఐటీఎస్ రంగంలో సాధించిన విజయాలను అందరూ ప్రశంసించారు. వృత్తి విద్యా కోర్సు వలన స్వయం ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. వృత్తిపర శిక్షకుడు మురిగిపూడి నాగశ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీఎస్టీ రాయితీపై అవగాహన

విశాలాంధ్ర- ఒంగోలు: స్థానిక హెచ్ సి జి ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ లో ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వైద్యరంగంలో జీఎస్టీ రాయితీలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. హెచ్ సి జి ఎంఎన్ఆర్ క్యాన్సిల్ సెంటర్ ఒంగోలు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి హేమంత్ పాల్గొని క్యాన్సర్ పేషెంట్లు, వారి బంధువులకు కొత్తగా ప్రవేశపెట్టిన జీఎస్టీ రాయితీల గురించి, మెడిసిన్స్ మరియు ట్రీట్మెంట్ పరంగా రోగులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. హాస్పిటల్ వైద్యులు రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఆర్ వి రఘునందన్, సర్జికల్ సైకాలజిస్ట్ డాక్టర్ ఏ దీప్తి, సెంటర్ మేనేజర్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం, అనస్థిసియా వైద్యులు బివి నారాయణ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా సిబ్బంది, డిస్టిక్ మేనేజర్ సిహెచ్ కిరణ్ కుమార్, టీం లీడర్స్ టి నారాయణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు 'స్టాప్ అండ్ ఫేస్‌వాష్'

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల పై స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమాన్ని జిల్లా పోలీసులు నిర్వహించారు.ప్రతి రోజు అర్ధరాత్రి దాటిన తరువాత జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారుల పైన ప్రయాణిస్తున్న లారీ,బస్సు,కార్లు, డ్రైవర్లను ఆపి వారితో కొద్దిసేపు మాట్లాడి వారితో ఫేస్ వాష్ చేయించి పంపడం జరుగుతుంది.జిల్లాలోని నేషనల్ హైవే మరియు స్టేట్ హైవేలపైన బ్లాక్ స్పాట్స్, ఆక్సిడెంట్ ప్రోనె ఏరియా, ఎక్స్,వై జంక్షన్, టోల్ గేట్ వద్ద గత నెల నుండి ఇప్పటి వరకు సుమారు 2,200 వాహనాల డ్రైవర్స్ కు స్టాప్ అండ్ ఫేస్ వాష్ చేయించడం జరిగినది.ఒక సమయం దాటిన తరువాత ఇంటికి వెళ్ళాలని నిద్రమత్తు వస్తున్నప్పటికీ లెక్క చేయ కుండా గమ్యస్థానాలకు చేరాలని వాహనాన్ని నడుపుతారని పోలీసులు పేర్కొన్నారు. అలా వాహనం నడపడం ద్వారా ఒక్కొక్కసారి వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురిఅయ్యే అవకాశం ఎక్కువ గా ఉంటుందన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు అర్ధరాత్రి దాటిన తరువాత, తెల్లవారుజామున ఎక్కువ జరుగుతుంటాయని

తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారుల వేగాన్ని కట్టిడి చేసి, వారు గమ్యస్థానాలకు సురక్షితంగా వెళ్ళాలని ముఖ్య ఉద్దేశంతో నేషనల్ హైవే పైన స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇలా చేయడం వల్ల వాహనాలను నడిపే డ్రైవర్.. కొద్దిసేపు వాటర్ సేవించి, ఫేస్ వాష్ చేసుకుని పోలీసు వారితో మాట్లాడటం వల్లన నిద్రమత్తు పోయి గమ్య స్థానాలకు సురక్షితంగా వెళ్ళడం జరుగుతుంద న్నారు. ఉదాహరణకు ప్రయాణికుల మాటలలో తెల్లవారుజామున విజయవాడ ఆటోనగర్ కు చెంది గోళి సతీష్ అనే వ్యక్తి తన కారులో వివాహం నిమిత్తం పెళ్లి కుమార్తెను తీసుకుని తిరుపతి కి వెళ్ళడం జరిగిందన్నారు. తిరుమల కొండపైకి వెళ్లేందుకు సమయం సరిపోదని నిద్రవస్తున్న అలాగే వాహనం నడుపుకుంటూ వెళ్లారన్నారు. ఒంగోలు హైవే మీద క్రాస్ అవుతున్న సమయంలో నేషనల్ హైవే పైన ఒంగోలు పోలీసు ఆపి వాటర్ ఇచ్చి ఫేస్ వాష్ చేసుకోమని అడగటం జరిగింద న్నారు. దీంతో సతీష్ అనే వ్యక్తి నిద్ర మత్తు వచ్చిన వెళ్ళుతున్న సమయంలో పోలీసులు ఆపి ఫేస్ వాష్ చేసుకోవడ మంచి శుభపరిణామం అని తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తన నివాసం నందు 36 మంది లబ్ధిదారులకు 65 లక్షల 36 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ గురువారం చేపట్టారు. బాధిత కుటుంబాలు దామచర్లకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛాంధ్ర అవార్డు గ్రహీతను సన్మానం

విశాలాంధ్ర -తాళ్లూరు: స్వచ్ఛ ఆంధ్ర అవార్డు గ్రహీత జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)ను గురువారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి అవార్డు పొందటం జిల్లాకే గర్వకారణమని ఎంపీపీ తాటికొండ అన్నారు. ఉత్తమ పనితీరు కనపరచి అవార్డు పొందినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు డీపీఓకు అభినంద నలు తెలిపారు. ఎంపీడీఓ రజిత , సిబ్బంది కూడ సన్మానించారు. తాళ్లూరు సర్పంచి మేకల చార్లేస్ సర్జన్ , గ్రామ నాయకుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, గ్రామ కార్యదర్శి షహనాజ్ బేగంలు పాల్గొన్నారు.

అనుమతి లేని బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అనుక్ గురువారం తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎస్సై అనుక్ మండల కేంద్రమైన పొన్నలూరులో పలు దుకాణాలు తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాణసంచా అక్రమంగా నిల్వ ఉంచిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. లైసెన్స్ కలిగిన దుకాణ దారులు మాత్రమే బాణాసంచా అమ్మాలని మిగతా ఎవరు విక్రయించిన చట్టరీత్యా నేరమన్నారు.

విద్యార్థులకు పలకలు, అట్టలు పంపిణీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మోక్షగుండం గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు మందేపల్లి కొండయ్య గురువారం పలకలు, అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత కొండయ్యను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్దంకి రాజశేఖర్, ఉపాధ్యాయులు నాగమల్లి వరప్రసాద్, పీవీ రాజశేఖర్, జీవీ కృష్ణయ్య, అంగన్వాడీ కార్యకర్త కె. శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మానసిక వారోత్సవాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థులు ఒత్తిడి గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఉందని జిల్లా బాలిక అభివృద్ధి అధికారి కే హేమలత, రాష్ట్ర సమగ్ర శిక్ష కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ కేవీ సుబ్బయ్య అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ప్రపంచ మానసిక వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత, కే రత్నమాలిని దేవి, జి రాధిక, వి మాలతి, పి సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

అంకిరెడ్డికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని క్రిష్ణారసాపురం గ్రామానికి చెందిన కొండా అంకిరెడ్డి కాలు కి ముల్లు గుచ్చుకొని ఇన్ఫెక్షన్ అయ్యి అయినది. చికిత్స కొరకు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అంకిరెడ్డి కి గురువారం మానవత సంస్థ రు 5000 లు ఆర్థిక సహాయం చేసింది. ఈ కార్యక్రమం లో సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి పూర్వ కార్యదర్శి నేరెళ్ల బాబూరావు గట్ల విజయభాస్కర్ రెడ్డి గాజుల పల్లి వెంకటేశ్వర రెడ్డి తిరుపతి రెడ్డి కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11న ఏపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జిల్లాలోని నాగులుప్పలపాడులో ఈనెల 11న జరగనున్న ఏపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలని కొనకనమిట్ల మండల ఏపీటీఎఫ్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు తాళ్లూరి రామారావు ,తోట యోగి రాములు ,కే తిరుమల మంచి కల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఉద్యోగ ఉపాధ్యాయ ,కార్మికుల సమస్యల పట్ల పాలకుల విధానాలు అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు పొదిలి జోడి నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మానవ వనరుల అభివృద్ధి మరియు డిజిటల్ సాధికారతపై వక్తృత్వ పోటీలను ప్రిన్సిపల్ కె.దునుమణి గురువారం నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో సాయి క్రిష్ణ, షేక్. ఫాతిమా, నవీన్ కుమార్‌లు ప్రతిభ చూపించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్థుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన బొమ్మని రమణ పది రోజుల క్రితం రహదారి ప్రమాదంలో మృతి చెందాడు. బొమ్మని రమణ భార్య బొమ్మని ధనమ్మ క్యాన్సర్ వ్యాధితో పోరాడుతుంది. ఈ విషయం తెలుసుకున్న కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం తాటిచెర్ల మోటలో తన సొంత నిధులతో 25వేలు నగదును ఆర్థిక సహాయం చేశారు. ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ధనమ్మకు అందజేశా రు. ఈ సందర్భంగా ధనమ్మ కుటుంబ సభ్యులు బోనేని వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

పేలుడు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

సీఐ ఎం భీమా నాయక్, ఎస్సై టి కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ భీమా నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని పలు షాపులు పై ఆకస్మిక తనిఖీ చేసిన జరిగినది. ఈ సందర్భంగా సిఐ భీమా నాయక్ మాట్లాడుతూ అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులు పేలుడు ప్రమాదాలకు దారితీసి, భారీ అగ్ని ప్రమాదాలకు కారణం కావచ్చు, దీనివల్ల ఆస్తి నష్టం మరియు ప్రాణ నష్టం సంభవిస్తాయి.అనుమతులు లేకుండా టపాసులు నిలువ ఉంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ భీమా నాయక్ అన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

మండల విద్యాధికారి కోటిరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని మండల విద్యాధికారి కోటిరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సోమిశెట్టి వెంకటనారాయణ లు ఆర్థిక సహకారంతో లక్ష రూపాయలు విలువ చేసే 20 బెంచ్ లను గురువారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు దాతలు అనేక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించేందుకు కృషి జరుగుతుందని, అందుకు తగినట్లుగా విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరాం రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, బిజెపి నియోజకవర్గ నాయకులు కొండిచెట్టి వెంకటరమణయ్య, జనసేన మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, స్కూల్ కమిటీ చైర్మన్ గుత్తి కొండయ్య, వాయినేని రాఘవ, కావేరి రసూల్, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర -తాళ్లూరు: పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రజలను మరింత అప్రమత్తం చెయ్యాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని తాళ్లూరు , శివ రామపురం ఎస్సీ కాలనీల్లో ఆయన గురువారం పర్యటించారు. పలు చోట్ల అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కింద స్థాయిలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంను పరిశీలించారు. వ్యక్తి గత పరిశు భ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ప్రజల బాధ్యతగా గుర్తించాలని చెప్పారు. పరిశుభ్రతపై మరింత శ్రద్ధ వహిస్తే సీజనల్ వ్యాధులు ప్రబలటం తగ్గుతుందని చెప్పారు. స్వర్ణ పంచా యితీ లలో ఇంటి నుండి ఇతర పన్నులను ఈ నెల చివరి కల్లా చెల్లించాలని కోరారు. రక్షిత మంచి నీటిని ప్రతి రోజు క్లోరినేషన్ చేయించాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. సీజనల్ వ్యాధులను బట్టి ఆయా పంచాయి తీలలో ఆరోగ్య సిబ్బందితో సమన్వయంతో ఉండి ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. తాళ్లూరు ఎస్సీ కాలనీలో క్లాప్ మిత్రలకు తడి పొడి చెత్తను వేరు చేయటం గురించి వివరించారు. ఎంపీడీఓ రజిత , సర్పంచి మేకల చార్లేస్ సర్జన్ , గ్రామ కార్యదర్శి షహనాజ్ బేగం, సచివాలయ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామ సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు తనను ఎన్నుకున్నట్లు గురువారం ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు బాపట్ల జిల్లా సర్పంచుల సంఘం అధ్య క్షుడిగా విశేష సేవలందించిన శొంఠి శ్రీనివాసరావు, ఇప్పుడు రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లాలోని గ్రామ సర్పంచులు, గ్రామస్తులు, అభిమానులు ఆయనకు ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నారై కళాశాల ఘటనపై విచారణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థిని చితకబాదిన ఎన్నారై కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పేరుతో విశాలాంధ్రలో ప్రచురించబడిన వార్తకు స్పందనగా డిప్యూటీ జూనియర్ కళాశాల డిఈ గురువారం విచారణ చేపట్టారు. దీనిలో భాగంగా ఆయన కళాశాలలో విద్యార్థులతో, ఉపాధ్యాయులతో విడిగా మాట్లాడి జరిగిన సంఘటనపై వివరాలను సేకరించారు. అనంతరం కళాశాలలోని సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి విద్యార్థిని కొట్టిన సమయంలో జరిగిన సమయాన్ని ఆయన పెన్ డ్రైవ్ లో తీసుకుని వెళ్లారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్తాపత్రికలో వచ్చిన కథనంతో విచారణ నిమిత్తం ఇద్దరు లెక్చరర్లతో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. జరిగిన సంఘటనను ఆ తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుందామని, ఉపాధ్యాయులతో కూడా విచారించి సమాచారాన్ని తీసుకున్నామన్నారు. బాధిత విద్యార్థి తల్లిదండ్రులతోనూ పోలీసులతోనూ మాట్లాడి నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ప్రస్తుతం విద్యా విధానంలో విద్యార్థులను దండించడం శిక్షార్హమైన నేరమని దానికి బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు.

కరాటేలో అఖిల్ గిన్నిస్ వరల్డ్ రికార్డు

విశాలాంధ్ర - సంతమాగులూరు : వెల్లలచెరువుకు చెందిన గంటెనపాటి అఖిల్ కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. సుమన్ షోటోకాన్ అకాడమీ నుంచి 78వేల మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చి ఉత్తమ మాస్టర్ గా పేరు ప్రఖ్యాతలు పొందారు. అతని ప్రతిభను గుర్తించి గిన్నిస్ రికార్డుకు తన పేరు ఎంపిక చేశారు. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వినోద్ శర్వాణి చేతుల మీదుగా అఖిల్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా సంతమాగులూరు మండలంలోని మిత్రులు, సన్నిహితులు, పలువురు రాజకీయ నాయకులు అఖిల్ ను ప్రత్యేకంగా అభినందించారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

- ఎంపీ తన్నేటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎంపీ తన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కూటమి నేతలతో కలిసి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైసీపీ పార్టీ రాష్ట్రంలో విద్వేషాలను రెచ్చగొట్టడానికి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. టీడీపీ నేతలపై నెట్టేందుకు డ్రామాలు ఆడారన్నారు. ఈ కార్యక్రమంలో బాపుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, నాటక రంగ రాష్ట్ర డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, నాయకులు పల్లం సరోజిని, దగ్గుమల్లి కిరణ్‌కుమార్, శ్యాంసుందర్, ఐనంపూడి షాలెంరాజు, అడే వంశీ, కాగిత నాగభూషణకుమారి, దగ్గుమల్లి రాణి, ఝాన్సీరాణి తదితరులున్నారు.

సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ఇంజినీరింగ్ అధికారులు బృందంగా ఏర్పడి, సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ చెప్పారు. పనితీరులో నాణ్యత, చురుకుతనం ఉండాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా అభివృద్ధి కొరకు చక్కని ప్రణాళిక, బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు సమగ్ర ప్రణాళికలతో లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా బాపట్ల జిల్లా ఏర్పడిన నాటికి రూ.35 కోట్లు డి ఎం ఎఫ్ (జిల్లా మినరల్ ఫండ్) నిధులు ఉన్నాయన్నారు. అప్పటినుండి మూడున్నర ఏళ్లలో మరొక రూ.16 కోట్లు జిల్లాకు వచ్చాయన్నారు. మొత్తంగా రూ.51 కోట్ల నిధి జిల్లా మినరల్ ఫండ్ కింద ఉండగా వివిధ శాఖల ద్వారా వివిధ ప్రాంతాలలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. 31 అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ.48.28 కోట్లు అధికారికంగా మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటివరకు కేవలం రూ.5.77 కోట్లు పనులు మాత్రమే జరగడమేమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంజినీరింగ్ అధికారులు చేపడుతున్న పనులకు చెక్ లిస్ట్ ఉండాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారులే తమకు తాము లక్ష్యాలను నిర్దేశించుకుంటూ... వాటిని సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రజా ప్రయోజనాలే ప్రాముఖ్యంగా భావించి ఇంజినీరింగ్ అధికారులు పనిచేయాలని తెలిపారు. చీరాల ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మిస్తున్న 167ఏ జాతీయ రహదారిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. 47 కిలోమీటర్ల పొడవున నిర్మించే ఈ రహదారి బాపట్ల జిల్లాలో 35 కిలోమీటర్లు ఉందన్నారు. రూ.1,065 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారి పనులు బాపట్ల జిల్లాలో 95 శాతం పూర్తయ్యాయని, నవంబర్ నెలాఖరుకు ముగించాలన్నారు. రహదారి వెంట రోడ్డు భద్రతపై సూచిక బోర్డులు ఉండాలని, మొక్కలు నాటాలన్నారు. జల జీవన్ మిషన్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద మంజూరు చేసిన పనులు త్వరగా ముగించాలన్నారు. పాఠశాలల్లో తరగతి గదులు, గ్రామాలలో సిసి రోడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, తదితర భవన నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, సిపిఓ షాలేమ్ రాజులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అంతర్గత రహదారులు వేగంగా జరగాలి

కలెక్టరేట్ లో అంతర్గత రహదారులను ఆర్ అండ్ బి అధికారులు వేగంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో నిర్మించనున్న అంతర్గత రహదారులు, ఏటీఎం గది ప్రతిపాదిత ప్రాంతాన్ని కలెక్టర్ గురువారం పరిశీలించారు. కలెక్టరేట్ లో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లా మినరల్ ఫండ్ నుంచి రూ.47.9 లక్షల నిధులతో ప్రతిపాదించిన అంతర్గత రహదారి ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్ లో రహదారి, కాల్వ నిర్మాణం, ప్రహరీ గోడ ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్మాణాలు చేయాలన్నారు. రహదారి వెంట విరివిగా మొక్కలు నాటాలన్నారు. కలెక్టరేట్ భవనం మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజలు, ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వాహనాలకు ఇబ్బంది లేకుండా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఆయనతో పాటు జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, మైన్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. డి ఎం ఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో ప్రతివారం పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, సమగ్ర శిక్ష అభియాన్ పబ్లిక్ హెల్త్, సిపిఓ, విద్యుత్, భూగర్భ ఘనులశాఖ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చీరాల : ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. చీరాల ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎంపీని ఐసీటీసీ, ఏఆర్టీ, డీఎస్ఆర్సీ విభాగాల ఉద్యోగులు కలిసి తమ డిమాండ్లను వివరించారు. వారు మాట్లాడుతూ నాకో ఫేస్-4లో ఒకే ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నా, ఒకే క్యాడర్‌కి మాత్రమే వేతన పెంపు చేసి మిగతా క్యాడర్లను విస్మరించారన్నారు. ఏ విధమైన హెచ్ఆర్ పాలసీ లేకుండా ఉద్యోగులను కొనసాగించడం, 20 ఏళ్లుగా సేవలందిస్తున్న సీనియర్ ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ఫ్యామిలీ కంపెన్సేషన్, రిస్క్ అలవెన్స్ వంటి చట్టబద్ధ హక్కులు నిరాకరించడం బాధాకరం అని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం అన్యాయమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ సమస్యలను శ్రద్ధగా విని, నాకో, ఏపీ శాక్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ. రుక్మిణి, యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కరుణామయుడు, బోయిన యేసురాజు, మణికంఠ, ఉష, షారోన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన



విశాలాంధ్ర - కారంచేడు : ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం స్వర్ణ గ్రామంలో జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ సందీప్ విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైంది. విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కోవడంలో ధైర్యం, సానుకూల ఆలోచన అవసరం, అని చెప్పారు. అలాగే సమస్యలను మనసులో దాచుకోవద్దుబీ నమ్మకమైన పెద్దలు, ఉపాధ్యాయులు, వైద్యులతో పంచుకోవడం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది," అని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి. సుబ్బారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంహెచ్ఈఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని డి.పి.ఎం. సయ్యద్ అక్తర్ హుస్సేన్ రువారం ప్రారంభించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రసాయన రహిత వ్యవసాయం ప్రోత్సాహం అందించేందుకు ఆర్‌వైఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని, ప్రకృతి వనరుల కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండడం వలన రసాయన రహిత వ్యవసాయం సులభమవుతుందని, రైతులు ఈ కేంద్రాల ద్వారా కషాయాలు, అమృతాలు వాడుకొని భూమి ఉరుతనం పెంపొందించుకోవచ్చున్నారు. ఇది పంటలతో పాటు ప్రజల ఆరోగ్యానికీ మేలు చేస్తుందని, రైతులు ఈ షాపులను సమర్థంగా వినియోగించుకొని ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎఫ్. ఏ. శ్రీవల్లి, ఎం. టి. భారతి, ఏ.ఈ.ఓ. ముస్సంగి జస్వంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.